# వాస్తవం

మంగళవారం 11.08.2026

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## ప్రజల గుండెల్లో 'పెద్ది' శాశ్వతం



10

## కులాంతర పెండ్లికి 5 లక్షల ఆర్థిక సాయం

### షరతులు వర్తిస్తాయి : కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశంలో కులాంతర వివాహం చేసుకునే జంటకు రూ.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాన్ని కల్పించే పథకాన్ని కేంద్రం ప్రకటించింది. అర్హత కలిగిన జంటలకు రూ.50వేల నుంచి రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేసే డాక్టర్ అంబేద్కర్ సామాజిక సమగ్రత పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనం కేవలం దంపతులలో ఒకరు షెడ్యూల్డ్ కులానికి(ఎస్సీ) చెందిన వారై, మరొకరు ఎస్సీయేతర వర్గానికి(అంటే జనరల్ లేదా ఓబీసీ వర్గానికి) చెందినవారైనప్పుడు మాత్రమే లభిస్తుంది. ఆ వివాహం వారిద్దరికీ మొదటి వివాహమై ఉండాలి. అంటే వారిలో ఎవరూ ఇదివరకే వివాహం చేసుకొని ఉండకూడదు. వివాహం చట్టపరంగా నమోదైతేనే ఈ పథకానికి చెందిన ప్రయోజనం లభిస్తుంది. దీని కోసం వివాహం తప్పనిసరిగా హిందూ వివాహ చట్టం, 1955 లేదా ప్రత్యేక వివాహ చట్టం కింద నమోదై ఉండాలి. వివాహిత జంటలు తమ వివాహం జరిగిన ఒక సంవత్సరం లోపు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి. సమాజం నుండి అంటరానితనాన్ని, కులపరమైన విభజనలను తొలగించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం. అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వారు, సంబంధిత నిబంధనల ప్రకారం తమ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ లేదా కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ సామాజిక సమగ్రత పథకాన్ని ఈ ఉద్దేశంతోనే నిర్వహిస్తున్నది. అంతేగాకుండా ఉత్తర్ ప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ సొంత కులాంతర వివాహ ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకాల కింద అందించే ఆర్థిక సహాయం రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటుంది. ఇది రూ.50,000 నుండి రూ.5లక్షల వరకు ఉంటున్నది.

# తప్పుడు ప్రచారం చేస్తే సహించం

## ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర



- సీఎం కుటుంబంపైన తప్పుడు ప్రచారం
- రేవంత్ రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ దరకే భూములన్నది పచ్చి అబద్ధం
- భూ కేటాయింపుల్లో రాష్ట్ర ప్రభుత్వానిది నూటికి నూరు శాతం పారదర్శకత

**రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

10లో..

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములు కేటాయించారంటూ వస్తున్న వార్తలు పచ్చి అబద్ధం అని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు.సోమవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ రంగారెడ్డి జిల్లా మహే శ్వరం మండలం రావిర్యాలలో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములు కేటాయించారంటూ చేస్తున్న ఆరో పణలు అబద్ధం అన్నారు. టెసెరాక్ట్ కంపెనీకి, సీఎం సోదరుడికి ఎలాంటి సం బంధం లేదని పేర్కొన్నారు. కన్సల్టేటివ్ కమిటీ ఆన్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కమిటీ ఆమోదంతో పూర్తి పారద ర్శకంగా టెసెరాక్ట్‌కు భూమి కేటాయించినట్టు చెప్పారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా... సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఫేక్ డాక్యుమెంట్లతో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు.

# వరుణ దేవుడా కరుణించు

- రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిపించు
- రైతన్నల ముఖాలలో చిరునవ్వు చిందాలి
- మహా వరుణ యాగం సందర్భంగా సీఎం రేవంత్

రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని దేవీదేవతలను వేడుకుంటూ ప్రభుత్వం ని ర్వహించిన మహా వరుణయాగం వేద పండితుల మంత్రోచ్ఛారణలు, వైదిక క్ర తువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. సోమవారం నాగార్జున సాగర్‌లోని విజయ్ విహారం వద్ద కృష్ణా నది ఒడ్డున నిర్వహించిన ఈ పవిత్ర వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని రుత్వికుల మార్గ దర్శకత్వంలో యాగక్రతువులను నిర్వహిం చి పూర్ణాహుతి సమర్పించారు.



10లో..

# యూపీఐ లావాదేవీలపై చార్జీలు ఉండవు

**చిన్నవ్యాపారులపై భారం పడదు : నిర్మల**


**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** రూపే, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ల ద్వారా జరిపే లావాదేవీలకు ఛార్జీలు వసూలు చేస్తారన్న అనుమానాలపై ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం రాజ్యసభలో స్పష్టత ఇచ్చారు. వీటిని ఉపయోగించే వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరని పేర్కొ న్నారు. కొన్ని రకాల లావాదేవీలకు మాత్రర భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దీనిని ఇంకా ఖరారు చేయలేదని, తరువాత నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. పన్నులు, ఇతర చట్టాల సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ఈ విషయాన్ని తెలిపారు. ఛార్జీలు వసూలు చేసేందుకు వీలు కలిగేంచేలా చట్టాన్ని సవరించామే తప్ప, వినియోగదారుల నుంచి ఇప్పటికిప్పుడు వసూలు చేయడానికి కాదని చెప్పారు. ఏ వస్తువుపై ఎండీఆర్ వసూలు చేయాలి, ఎంత ధరకు పరిమితం చేయాలన్న దాన్ని తరువాత నిర్ణయిస్తామని తెలిపారు. యూపీఐ విధానాన్ని 2016లో ప్రారంభించగా, అప్పటి నుంచి ఉచితంగా సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. అది కొనసాగుతుందని తెలిపారు. చిరు వ్యాపారులపై భారం పడబోదన్నారు. ఈ సందర్భంగా సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ అమెరికా ఒత్తిడి మేరకే యూపీఐ చెల్లింపులపై రుసుములు వసూలు చేయాలని నిర్ణయించారని ఆరోపించారు. దీనిపై మంత్రి చెప్పే సమాధానం వినకుండానే ఆయన వాకౌట్ చేశారు. ఆమె స్పందిస్తూ 'కమ్యూనిస్టులే అంత... వాస్తవాలు చెప్పరు. ఆపై వక్రీకరణలు' అని వ్యాఖ్యానించారు. సమాధానం వినే ధైర్యం లేని పిరికిపందలని విమర్శించారు. సవరణ బిల్లును రాజ్యసభ మూజువాణీ ఓటుతో ఆమోదించింది. పరిశీలన నిమిత్తం లోక్‌సభకు పంపించింది.



# హెచ్1బీ, ఎల్1 వీసా పొడిగింపు దరఖాస్తులకూ ఫీజు బాదుడు

- హెచ్-1బీ పొడిగింపు దరఖాస్తుకు 4 వేల డాలర్లు
- ప్రస్తుత నిబంధనల ప్రకారం తొలిసారి దరఖాస్తు చేసుకున్నప్పుడు, ఉద్యోగం మారినప్పుడే 9-11 ఫీజు
- ఇకపై పొడిగింపునకు దరఖాస్తు చేసిన ప్రతిసారీ.. ఉద్యోగుల తరపున సంస్థలు ఆ ఫీజు కట్టాల్సిందే

**వాషింగ్టన్, ఆగస్టు 10:** హెచ్-1బీ, ఎల్-1 వీసాలపై మరో బాదుడుకు ట్రంప్ సర్కారు సిద్ధమైంది. ప్రస్తుతం ఆ రెండు రకాల వీసాలకూ మొదటిసారి దరఖాస్తు చేసుకున్నప్పుడు లేదా దరఖాస్తుదారులు ఉద్యోగం మారినప్పుడు మాత్రమే విధిస్తున్న '9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజు'ను.. ఆ వీసాల పొడిగింపు సమయంలో కూడా చెల్లించడాన్ని తప్పనిసరి చేస్తూ నిబంధనలను మార్చింది. కొత్త నిబంధనలు 2026 సెప్టెంబరు 9 నుంచి అమల్లోకి రానున్నాయి. వాటి ప్రకారం.. 'హెచ్-1బీ పొడిగింపు పిటిషన్‌కు 4వేల డాలర్లు (దాదాపు రూ.3.81 లక్షలు), ఎల్-1 పొడిగింపు పిటిషన్‌కు 4500 డాలర్లు (దాదాపు రూ.4.3 లక్షలు) చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజును ఆయా దరఖాస్తుదారుల తరపున.. వారికి ఉద్యోగాలిచ్చిన సంస్థల యాజమాన్యాలే చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఈ ఫీజు అన్ని కంపెనీలకూ వర్తించదు. 50 లేదా అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉండి.. అందులోని ఉద్యోగుల్లో 50% లేదా అంతకంటే ఎక్కువ మంది హెచ్-1బీ (లేదా) ఎల్-1 వీసాలపై పనిచేస్తుండాలి. అలాంటి పెద్ద కంపెనీలకు మాత్రమే ఈ కొత్త నిబంధన వర్తిస్తుంది. దీంతో.. టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి భారతీయ ఐటీ దిగ్గజాలపై ఏటా మిలియన్ డాలర్ల అదనపు భారం పడనుంది. ఈ నిబంధన ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏటా 157.3 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరుతుందని అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.1500 కోట్లకు పైమాటే. ఈ మొత్తాన్ని.. అమెరికా కస్ట మ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ నిర్వహించే 'ఎయిర్ అండ్ సీ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ సిస్టమ్' కోసం వినియోగిస్తారు.



# కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రం విరమించుకోవాలి

### జైల్‌భరో కార్యక్రమంలో కార్మిక, రైతు సంఘాల డిమాండ్

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం రాజీవ్ రహదారి పై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసి గతంలో కేటాయించిన నిధులను తగ్గించడంతో పాటు యంత్రాలతో పనులు చేయించుకునే నిబంధనలు తీసుకురావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అండగా ఉన్న 100 రోజుల ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణల పేరుతో రైతులు, గృహజ్యోతి వినియోగదారులు, ఇతర పేద ప్రజలకు అందుతున్న ఉచిత విద్యుత్‌ను రద్దు చేసే విధంగా 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. రైతులకు నష్టం కలిగించేలా, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా కొత్త నిబంధనలతో విదేశాల నుంచి ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నారని అన్నారు. దీనివల్ల దేశీయంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకుండా పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను ఐక్యం చేసి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు జి. జ్యోతి, సీపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, ఎం.డి. ఖాజా, జిల్లా కమిటీ సభ్యులు రామలక్ష్మి, లచ్చయ్య, నాయకులు రాజమల్లు, భారతి, శ్రీనివాస్, నాగయ్య, దొడ్డ రాజబాబు, నరేష్, రమేష్, రామస్వామి, అంబాల లక్ష్మణ్, ఐఎఫ్‌టీయూ నాయకులు అశోక్, రాజేశం, తిరుపతి, లింగమూర్తి, బాలకృష్ణ, సృజన్ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# జాతీయ జెండాలతో హోరెత్తిన తిరంగా యాత్ర



### మోటార్‌సైకిళ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

వాస్తవం : బెజ్జంకి

బెజ్జంకి మండలంలో సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో తిరంగా యాత్ర విజయవంతమైంది. భారత్ మాతాకీ జై' నినాదాలతో బెజ్జంకి మండల కేంద్రం మార్మోగింది. హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా యువకులు పెద్ద సంఖ్యలో మోటార్‌సైకిళ్లపై, రైతులు ట్రాక్టర్లపై జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో మోటార్‌సైకిళ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీగా ముందుకు సాగుతూ 'భారత్ మాతాకీ జై', 'వందే మాతరం' అంటూ నినాదాలు చేశారు. దీంతో బెజ్జంకి మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి ప్రతి భారతీయుడి జీవితంలో అంతర్భాగంగా ఉండాలని అన్నారు. జాతీయ జెండా దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి భావనను మరింతగా పెంపొందించడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని అన్నారు. జాతీయ జెండా పట్ల గౌరవాన్ని, దేశం పట్ల బాధ్యతను ప్రజల్లో మరింతగా పెంపొందించడమే తిరంగా యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. యువత, రైతులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనడంతో తిరంగా యాత్ర విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల జైల్ భరో జయప్రదం

వాస్తవం : పాలకీడు

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమానికి పాలకీడు మండలం నుంచి భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలివెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ధనవత్ నెహ్రూ మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ఐక్యంగా పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల కోసం నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో పాలకీడు మండల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారని అన్నారు. జైల్ భరోకో తరలి వెళ్లిన వారిలో మండల కోశాధికారి తురక వెంకన్న, మండల నాయకులు ఎస్.కె రషీద్, రూపవతి బాలు, మూడు గోపాల్, శంకర్, కోటేశ్వరరావు, మహిళా కన్వీనర్ ఆది విజయ, పార్వతి, లక్ష్మి, శాంత ,తదితరులు పాల్గొన్నారు.



# బోనమెత్తిన విద్యార్థులు

### పోతరాజుల వేషధారణలో పలువురిని ఆకర్షించిన విద్యార్థులు

వాస్తవం : నిర్మల్ ప్రతినిధి

తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే విధంగా బోనాల వేడుకలను అత్యంత వైభవంగా కుబీర్ మండలం పల్సి గ్రామంలోని. నచికేత విద్యాలయం స్కూల్లో నిర్వహించారు సంప్రదాయ దుస్తులు విద్యార్థులు బోనాలు ఊరేగింపులు జానపద నృత్యాలు పోతరాజుల విన్యాసాలతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణం తో నింపారు ఈ కార్యక్రమానికి అమ్మవారు వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై పలువురు విద్యార్థులు నృత్యాలు జానపద జానపద కళ రూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించే విధంగా వేడుకలు నిర్వహించారని పలువురు ప్రసంగించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ సనాతన ధర్మం విలువలను భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి విద్యా సంస్థపై ఉందన్నారు విద్యార్థులు తమ మూలాలను పండుగ విశిష్టత తెలుసుకొని సాంస్కృతి కాపాడే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయంలో తెలంగాణ బోనాల పండుగ ఎంతో ప్రత్యేకమని తెలిపారు విద్యార్థుల అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. ప్రిన్సిపాల్ గజ్జరాం. రవీందర్ సాయినాథ్ మమత లావణ్య పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

వాస్తవం : బెజ్జంకి

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిసా లచ్చవ్వ ఇటీవల మృతి చెందగా సోమవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్తా, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, ఎలా శేఖర్ బాబు, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, జగన్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.



వాస్తవం



# కేంద్రం పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలి

## సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**వాస్తవం : బెజ్జంకి**

కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశాడు. సోమవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బెజ్జంకి మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతులను నిండా ముంచుతుందని విమర్శించారు, ఎరువుల ధరలు పెంచిన ప్రభుత్వం రైతుల పంటకు మాత్రం గిట్టుబాటు ధర కల్పించడం లేదని విమర్శించారు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులను నిండా ముంచుతున్నాయని విమర్శించారు. అమెరికా తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం వల్ల భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల దిగుమతులకు అవకాశం ఇచ్చారు, సున్నా సుంకంతో దిగుమతులకు అవకాశం ఇవ్వడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి పత్తి, మొక్కజొన్న రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు.భారతదేశంలో ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరగకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంట వ్యయం కి 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఉత్పత్తి ధరను తగ్గించి నిర్ణయించడం వల్ల గిట్టుబాటు ధర లేక కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలని రైతులు ఆందోళన చెందుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నది, వెంటనే రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళకల్‌లో ఘనంగా నత్తి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు





**వాస్తవం : మనోహరాబాద్**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు,కళ్ళకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్,సిద్దిపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఎన్.ఎం.ఎం యువసేన అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రీన్ హబ్ వెంచర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ వేడుకలకి ముఖ్య అతిథులుగా వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు హాజరై నత్తి మల్లేష్ కు శాలువాలతో సత్కరించి,పూల బొకేలు అందజేసి కేక్ కట్ చేయిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్,మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు,ఎల్లంపేట మాజీ సర్పంచ్,ఎంపీటీసీ,గౌరవరం జగన్ గౌడ్,బీజేవైఎం యువ నాయకులు కుమ్మరి నాగరాజు,మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కనిగిరి రవికుమార్,మాజీ ఉపసర్పంచ్ కాళిదాస్,వార్డు సభ్యులు నవీన సత్యనారాయణ,నాయకులు రామకృష్ణ,నేతికుంట శివరాం,కిరణ్,శ్రీశైలం యాదవ్,మహేష్,శ్రీనివాస్ గౌడ్,రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలోఅండగా నిలిచిన ప్రజా నాయకులు

## మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

చెన్నూర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఎంఎల్ఏ. కాలనీకి చెందిన నేన్నెల చిన్నరాజంతీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయి అత్యవసర శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారి ఆర్థిక స్థితిని గమనించిన లి8వ వార్డు కౌన్సిలర్ సుంకరి శిరీష.సంతోష్ వెంటనే స్పందించి, ఈ విషయాన్ని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రివర్యులు, చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు.బాధితుడి పరిస్థితిపై వెంటనే స్పందించిన మంత్రిగమ, శస్త్రచికిత్స నిమిత్తం రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయల) ఎల్ ఓ సి.మంజూరు చేయించారు.ఈ రోజు మంజూరైన రూ. 5 లక్షల ఎల్ ఓ సి పత్రాన్ని కౌన్సిలర్ సుంకరి శిరీష సంతోష్ బాధితుడి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు చెన్నూర్ మున్సిపల్ చైర్పర్సన్: పెద్దింటి పద్మ - శ్రీనివాస్ వైస్ చైర్పర్సన్ నాయకపు వినయ్ కౌన్సిలర్లు అంబటి శంకర్ , ఎండి అజీముద్దిన్, చెన్నూరి స్వప్న రాజేష్ కో-ఆప్షన్ మెంబర్లు సాధనబోయిన కృష్ణ, సయ్యద్ సాహిర్ ముఖ్య నాయకులు లింగంపల్లి మహేష్ (చెన్నూర్ టౌన్ కన్వీనర్ యూత్ కాంగ్రెస్ మండల్ వైస్ ప్రెసిడెంట్), చెన్న సూర్యనారా యణ, పాతర్ల నాగరాజు, ఎండి అన్వర్, చెన్న వెంకటేష్, చిం తకింది ప్రశాంత్, చింతల లక్ష్మణ్, నెన్నెల భీమన్న, ఎండి వసీ ం, శ్రీను, గిరెల్లి భాస్కర్ తదితరులు.పేదలకు అండగా నిలుస్తున్న మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు.

# విధివీధినా బెల్ట్ షాపులు

## గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం



**వాస్తవం : నిర్మల్ ప్రతినిధి**

గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు వీధివీధినా బెల్ట్ షాపులు.. గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యంనిర్మల్ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది.ఎప్పుడో ఎలక్షన్లప్పుడో, కొన్ని సందర్భాల్లో నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్న పోలీస్, ఎక్సైజ్ శాఖలు తర్వాత వారికి సహకరించినంత పని చేస్తున్నారు.వైన్సు నిర్వహకులు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిన అధికారికంగా ఉన్న వైన్సులున్నాయి. వీటి ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరఫరా చేయాలి. అయితే వైన్సులకు వెళ్లలేనివారు, రాత్రి వైన్సులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు బెల్టాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్సు నిర్వహకులు కొండంత అండగా ఉంటున్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు.. మేము చూసుకుంటాం అని భరోసానిస్తున్నారు. అందుకు గానూ ఒక్కో బీరు పై రూ.10, మద్యం బాటిల్ పై రూ.10 నుంచి 30 వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వహకులు వినియోగదారుల నుంచి ఒక్కో సీసా పై రూ.30-50 వసూలు చేస్తున్నారు.ఈ బెల్ట్ షాపుల నిర్వహకులకు మద్యం అమ్మేందుకు వైన్సుల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. సాధరణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్ తో పాటు పక్కనే ప్రత్యేక షెట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమిత స్థాయిలోనే మద్యం అమ్మాలి. కానీ బెల్ట్ నిర్వహకుల నుంచి అక్రమంగా వసూళు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్లు ఇచ్చేస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పెద్ద గ్రామాల్లో గ్రామానికి పదిపైనే ఉండగా.. చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయి.కిరాణ కొట్టులే.. బెల్ట్ షాపులు..ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయంభయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణాషాపుల్లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు..ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది.ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు.తరుచూ గొడవలు......వైన్సులు రాత్రి 10 గంటలకు మూసివేయడం తో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. ఇటీవల భైంసా పట్టణంలో నిర్వహకులు అర్ధరాత్రి గొడవ పెట్టుకుని ఓ వర్గం మరో వర్గం ఇంటి పైకి వెళ్లి భీభత్సం చేస్తున్నారని వెంటనే బెల్ట్ షాప్లను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.అయినా మళ్లీ రహస్యంగా అర్ధరాత్రి అమ్మకాలు జరుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ బెల్టాపులను నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.అర్ధరాత్రి 100కు ఫోన్లు..గ్రామాల్లో నిత్యం ఎక్కడోచోట తాగుబోతులు గొడవలు సృష్టిస్తున్నారు. మళ్లీ వారే డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేస్తున్నారు. అలాగే బెల్ట్ షాపుల్లో ఉద్దెర ఇవ్వకపోయినా డయల్ 100కు కాల్స్ చేసి పోలీసులను తిప్పలు పెడుతున్నారు. ఏదైనా సంఘటన జరిగిందని బ్లూకోల్ట్స్ పోలీసులు గ్రామాలకు చేరుకునే సరికి అక్కడి నుండి వెళ్లిపోతున్నారు. దీనితో బెల్ట్ షాపుల నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని అలాగే మద్యం భారీ నుండి కుటుంబాలని కాపాడాలని అక్రమ మద్యాన్ని నిర్వహిస్తున్న యజమానులను పై తక్షణమే చర్యలు తీసుకొని ఇలాంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను.

# కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**సీఐటీయూ మండల అధ్యక్షులు పనుమటి బిక్షం**

వాస్తవం : అడ్డగూడూరు

కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షులు పనుమటి బిక్షం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జైలు బరో కార్యక్రమం సందర్భంగా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బిక్షం మాట్లాడుతూ.. సీఐటీయూ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు సోమవారం సెలవు కారణంగా జైలు బరో కార్యక్రమం వాయిదా పడిందని అన్నారు. పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారాయని అనేక దశబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై కేంద్ర ప్రభుత్వ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు.ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రధాని మోదీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలి



యదని, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.44 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు రావడం కార్మికులకు శాపంగా మారాయని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమాన్ని కాపాడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమా న్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తు ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు గూడెపు కొమిరెల్లి, కందుకూరు లచ్చయ్య, గోపాల స్వామి, చిప్పలపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి వెంకన్న, గజ్జెల్లి రవి, సహాయ కార్యదర్శులు బోడ అంజయ్య , వంగూరు రామలింగయ్య , అల్వాల శంకర్, జూటూరి పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా శంకర్, కోశాధికారి చేతల రవి, సంఘ సభ్యులు సూరారం అంజయ్య, సూరారం మచ్చగిరి, బి కిష్టయ్య, బోడ ప్రవీణ్, పారిశుద్ధ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బాలెంల మల్లయ్య, కందుకూరు రజిత, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు మోకరిల్లుతున్న మోడీ**

**నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి**

**కనీసవేతనం రూ. 42వేలు అమలు చేయాలి**

**విద్యుత్ చట్టం, వీబీజీరాంజీ చట్టాలు రద్దు చేయాలి**

**నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్కు తరలింపు**

వాస్తవం : సంగారెడ్డి

దేశం కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభించడంతో పాటు దేశాన్ని అమెరికా అధ్యక్షుడి ముందు మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ మోకరిల్లుతున్నాడని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ఆరోపించారు.సోమవారం సంగారెడ్డిలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో జైల్బరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీజేపీ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా జైల్బరో కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతు సంఘాలు సంయుక్త కిషాన్మోర్చా డిల్లీలో రైతులకు వ్యతిరేకంగా మూడు చట్టాలు తీసుకువస్తే కరోనా కాలంలో సంవత్సరం పాటు డిల్లీ నగరాన్ని దిగ్బంధనం చేసి ప్రధాని నరేంద్రమోడితో క్షమాపణ చెప్పించుకుని మూడు చట్టాలను వెనక్కి తీసుకునేలా చేశారన్నారు. శ్రామికులు, శ్రమ చేసేవారు, అటు పొలాలలో గానీ, ఫ్యాక్టరీలలో గానీ, అటు అడ్డాల మీద గాని, కంపెనీలు, ఆఫీసులలో మానసిక శ్రమ చేసే ఉద్యోగులు, కార్మికులు ఎవరైనా సరే



వీళ్లందరూ దేశ అభివృద్ధిలో భాగంగా పనిచేస్తున్నారన్నారు. శ్రమ చేసేవాళ్లే సంపద సృష్టిస్తున్నారన్నారు. ఈ వాళ మన దేశం అభివృద్ధి చెందుతుంది మూడో స్థాయిలో, నాలుగో స్థానం అని మన పాలకులు చెబుతున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే దానంతట అదే అభివృద్ధి చెందదని, వ్యవసాయ రంగం ప్రధాన వనరు అన్నారు. ఇవాళ వ్యవసాయరంగం కుదించుకు పోతుందని, స్వేచ్ఛా వాణిజ్యాల ఒప్పందాల పేరు మీద విదేశాలతో మన భారత ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటుందన్నారు. మన దగ్గర ముడి చమురు దొరకదు. అమెరికా వాడు తక్కువ ధరకు ఇచ్చే రష్యా వద్ద డీజిల్, పెట్రోల్ కొనవద్దని ఆంక్షలు పెడుతున్నాడన్నారు. ముడి చమురు కొనవద్దంటున్నాడు. ముడి చమురు కొంటే 50శాతం సుంకాలు వేస్తామని చెబుతున్నాడన్నారు. ఇప్పుడు 100శాతం సుంకాలు విధిస్తామని చెబుతున్నాని ఆరోపించారు.కార్పోరేట్ ప్రయోజనాలే ప్రధానికి ముఖ్యం..ఈ దేశానికి ఇవాళ కార్పోరేట్ ప్రయోజనాలే ముఖ్యమని చుక్క రాములు ఆరోపించారు. ఆనాడు ఈస్ట్ ఇండియా కంపెనీ అన్నాం..భారతదేశాన్ని ఇప్పుడు ఎవరు శాసిస్తున్నారంటే వెస్ట్ ఇండియా కంపెనీలు అని చెబుతున్నారన్నారు. వెస్ట్ అంటే గుజరాత్కు చెందిన ఆదానీ, అంబానీ లు ఈ దేశాన్ని ఏలుతున్నారని ఆరోపించారు. వీళ్లకు ఏది కావాలంటే అది మోడీ చేసి పెడుతున్నాడని, మన గనులు, మన బొగ్గు దోచిపెట్టడంతో పాటు బ్యాంకుల నుంచి కావలసిన రుణాలు అందిస్తున్నాడని ఆరోపించారు. విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి కరెంట్ వాడకానికి స్మార్ట్ మీటర్లు పెడుతున్నారన్నారు. విద్య, వైద్యం ప్రైవేట్ వాళ్ల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. కనీసవేతనం రూ.42వేల వేతనం ఉంటేనే సరిపోతుందన్నారు. కానీ ఈ వాళ్ళ రూ.26వేలు కనీసవేతనం ఇవ్వాలని అడుగుతున్న దాని గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దీనికి తోడు లేబర్ కోడ్లు తీసుకొచ్చారని, 8 గంటల పని చట్టబద్ధమైన పని కానీ లేబర్ కోడ్ 10 గంటల పని చేయించుకోవచ్చు. 12 గంటల పని విధానం ఉంటుదని చెబుతున్నారన్నారు. ఫిక్స్ టర్మ్.. సంవత్సరం, రెండు సంవత్సరాల పని అని ముందే చెబుతారని, కార్మికులు కట్టు బానిసలుగా మార్చుతున్నారని విమర్శించారు. అదే విధంగా మహాత్మాగాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామి పథకాన్ని మార్చి వీబీజీరాంజీ పేరుతో తీసుకువచ్చారని ఆరోపించారు. కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజలు కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి. జయరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం. ఉపాధ్యక్షుడు బాగారెడ్డి, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, వ్యకాస నాయకుడు అశోక్, సి బి ఎల్ ఎంప్లాయిస్ సొసైటీ సెక్రటరీ శ్రావణ్ కుమార్ గౌడ్ సివిల్ జనరల్ సెక్రెటరీ ప్రసన్నారావు మల్లారెడ్డి విష్ణువర్ధన్ గౌడు వివిధ కంపెనీల యూనియన్ల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

**ఈ నెల 15న సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**సభాస్థలి, హెలిపాడ్ ను పరిశీలించిన జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్**

వాస్తవం : సంగారెడ్డి

ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డికి రానున్నారు.నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో అధికారికంగా ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను, అంబేద్కర్ స్టేడియంలోని బహిరంగ సభ స్థలి



ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి పరిశీలించారు. అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అరకొరగా మాత్రమే రేషన్ కార్డులు అందాయని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి 5 లక్షల మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించబోతున్నామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కు కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంగారెడ్డి గడ్డపై ఘన స్వాగతం పలుకుతామని జగ్గారెడ్డి తెలిపారు. సుమారు 50 వేల మంది జనసమీకరణతో ఈ బహిరంగ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# క్రీడాకారుల ఖిల్లాగా హన్మాజీపేట మారాలి

## ఓపెన్ జిమ్‌ని ప్రారంభించిన డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు



వాస్తవం : వేములవాడ

వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామం భవిష్యత్‌లో క్రీడాకారుల ఖిల్లాగా ఎదగాలని బిజెపి నేత, ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ఆకాంక్షించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం విజ్ఞప్తి మేరకు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను వికాస్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ... యువత వ్యాయామంతో ఆరోగ్యంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని సూచించారు. ఖేలో ఇండియా, టార్గెట్ ఒలింపిక్స్ వంటి పథకాలను గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రతిమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట గ్రామపంచాయతీ సర్పంచ్ జంకె మధు, వార్డు సభ్యులు, బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్, బొల్లారం సర్పంచ్ సందేసారి సౌజన్య- మల్లికార్జున్, ధర్మారం సర్పంచ్ మిరియాల్కర్ బాలాజీ, మర్రిపెల్లి సర్పంచ్ ప్రణీత్, రుద్రవరం సర్పంచ్ ఉరడి సునీత -రాజిరెడ్డి, ఫాజుల్ నగర్ ఉపసర్పంచ్, నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, పోగుల రాకేష్, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దాని తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్ రేగుల శ్రీకాంత్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్లు జక్కుల తిరుపతి, పొంచెట్టి రాకేష్, చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, వేములవాడ రూరల్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, వనపర్తి పర్శరాములు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోతారం గ్రామంలో విబిజి రామ్ జి పనులు ప్రారంభం



## సర్పంచ్ వినోద మహేందర్

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో విబి-జి-రామ్ జి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏపీఎం ఆదినారాయణ ఆధ్వర్యంలో సుమారు 80 వేల రూపాయల ఖర్చుతో ఫామ్ ఫౌండ్ తవ్వకం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పుట్ట వినోద్ మహేందర్ పాల్గొని ఫామ్ ఫౌండ్ తవ్వకం పనులను పరిశీలించారు. గ్రామ అభివృద్ధి,రైతులకు ఉపయోగకరమైన పనులకు ప్రాధాన్యతనిస్తూ సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు,వార్డ్ మెంబర్ సంకి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# స్టోన్ క్రషర్ , రైస్ మిల్ నిర్వాహకుల నుంచి డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరు అరెస్ట్

## నిందితులను రిమాండ్‌కు తరలింపు

## నిందుతుల నుండి రూ.50,000 నగదు, రెండు. మొబైల్ ఫోన్స్ స్వాధీనం

## బెదిరింపులు, అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

స్టోన్ క్రషర్ నిర్వాహకులను, రైస్ మిల్ నిర్వాహకులను బెదిరించి డబ్బులు వసూలు చేయించిన ఇద్దరిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. జిల్లాలోని కోనరావుపేట మండలం ఏగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన దండు వినోద్(33) ప్రస్తుతం వేములవాడ మండలం సాయి నగర్‌లో ఉంటుండగా, వేములవాడ పట్టణంలోని నాంపల్లికి చెందిన పెద్దిగారి అమరగొండ అజయ్(27)లు స్టోన్ క్రషర్ నిర్వాహకుడి వద్ద రూ.20 లక్షలు, రైస్ మిల్ నిర్వాహకుడి వద్ద రూ.10 లక్షలు డిమాండ్ చేసిన నిందితులను రిమాండ్‌కి తరలించినట్లు, నిందితుల నుండి రూ.50,000 నగదు, రెండు. మొబైల్ ఫోన్స్ లను స్వాధీనపర్చినట్లు,బెదిరింపులు, అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ....దండు వినోద్ కుమార్, పెద్దగారి అమరగొండ అజయ్ అనే ఇద్దరు వ్యక్తులు కలిసి వ్యాపారం నిర్వహించే వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని వారిని బెదిరించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. అపథకంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో స్టోన్ క్రషర్ నిర్వహిస్తున్న నీలం గురవయ్యను నిందితులు లక్ష్యంగా చేసుకొని ఈ నెల 9న దండు వినోద్ తన మొబైల్ ఫోన్ నంబర్ నుండి నీలం గురవయ్యకు ఫోన్ చేసి, క్రషర్‌కు సంబంధించిన లైసెన్స్, భూమికి సంబంధించిన విషయాలపై అసత్య ప్రచారం చేస్తామని ఫోన్ ద్వారా బెదిరించగా, గురవయ్య అగ్రహారం ప్రాంతానికి రాగా, నిందితులు ఇద్దరు అతడిని అగ్రహారం గుట్టల వద్దకు తీసుకెళ్లి అతని క్రషర్, వ్యాపారానికి సంబంధించి అసత్య ప్రచారాలు చేయకుండా ఉండాలంటే రూ.20,00,000 ఇవ్వాలని ఇవ్వకపోతే వ్యాపారాన్ని దెబ్బ తీస్తానని బెదిరించగా, దీంతో భయపడిన బాధితుడు ఏటీఎం కు వెళ్లి రూ.50,000 నగదు తీసుకుని వచ్చి వేములవాడలోని అగ్రహారం టీ పాయింట్ వద్ద నిందితులకు ఇవ్వడం జరిగింది. వేములవాడకి చెందిన బండ మల్లేశం రైస్ మిల్లర్‌ను కూడా బెదిరింపులకు పాల్పడి రూ. 10,00,000 డిమాండ్ చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులని నిన్నటి రోజు రాత్రి సాయినగర్ లో అదుపులోకి తీసుకొని వారి వద్ద 50,000 రూపాయల నగదు, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని సోమ వారం రిమాండ్‌కి తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యక్తులు బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేసినట్లయితే ప్రజలు భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలి లేదా 112 నంబర్ కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, ప్రజలు ఎలాంటి బెదిరింపులకు, ఒత్తిళ్లకు లొంగకుండా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని, కోరారు. బెదిరింపులకు పాల్పడటం, అసత్య ప్రచారాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, అక్రమంగా డబ్బులు వసూలు చేయడం వంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చందుర్తిలో అధ్వాన్నంగా రోడ్డు



## అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోరా

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చౌరస్తా బస్టాండు నుండి తెలంగాణ అమరవీరుల స్మరణ స్తూపం వద్ద కు ఉన్న రోడ్డు అధ్వాన్నంగా మారింది. అడుగడుగునా గుంతల మయంగా మారాయి. చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తెలంగాణ బ్యాంకు, కేడీసీసీ బ్యాంకు లకు, కోరుట్ల, వేములవాడ లకు బస్ లతో, వివిధ పనుల కోసం చందుర్తి తోపాటు మండలంలోని రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి ప్రజలకు ఇబ్బందిగా ఉంది. ఈ రోడ్డును పరిశీలించి ప్రజా ప్రతినిధులు, అధికారులు మరమ్మత్తు లేదా నూతన రోడ్డును నిర్మించాలని ప్రజల కోరుతున్నారు. ప్రభుత్వ పాలన మారినా ఈ రోడ్డు మారలేదు. ఈ రోడ్డు పరిస్థితి బాగుఅవుతుందా? అవ్వదో? అనే అనుమానంలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా మారాలని కోరుతున్నారు.

# మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన ఆది శ్రీనివాస్



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో మహిళ సమాఖ్య భవనాన్ని నిర్మించి ప్రారంభానికి ఆది శ్రీనివాస్ రాగా ఘనంగా స్వాగతించారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళా స్వావలంబన ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# హనుమ తండలో అడ్డగోలు మట్టి దందా





## ఇటుక బట్టీలకు యథేచ్ఛగా మట్టి తరలింపు

## రెవెన్యూ అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

వాస్తవం : మద్దూరు

దూల్మిట్ట మండలంలోని హనుమ తండ గ్రామ పరిధిలోని శివతండా తండా మద్రికుంట ప్రాంతంలో ఇటుక బట్టీలకు అడ్డగోలుగా మట్టి తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు, నిబంధనలు పాటిస్తున్నారో స్పష్టత లేకుండానే జేసీబీలు, ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున మట్టి తవ్వి తరలిస్తున్నారని స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి తవ్వకాలు,రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత పెద్ద ఎత్తున మట్టి తరలింపు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొంటున్నారు. అధికారులకు తెలియకుండా ఇంత భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు, తరలింపు జరగడం సాధ్యమేనా అని వారు ప్రశ్నిస్తున్నారు.మట్టి తవ్వకాల విషయంలో కొందరు అధికారులు మామూళ్లు తీసుకుని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపట్టడం వల్ల భూముల స్వరూపం దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. హనుమ తండ గ్రామ పరిధిలో జరుగుతున్న మట్టి తవ్వకాలు, తరలింపుపై అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులతో పాటు బాధ్యులైన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి మట్టి తరలింపును అరికట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చార్వాక వృద్ధుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దప్పుల అశోక్ అరెస్ట్ అమానుషం

వాస్తవం : చందుర్తి

వేములవాడ నియోజకవర్గం లోని వృద్ధులకు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపించిన దప్పుల అశోక్ ని అక్రమంగా అరెస్ట్ చేయడం అమానుషమని వృద్ధుల చారిటబుల్ ట్రస్ట్ తీవ్రంగా ఖండించింది. దప్పుల అశోక్ నేతృత్వంలో 15 సంవత్సరాల క్రితం సామాజిక న్యాయానికి వేములవాడ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 80 గ్రామాల చార్వాక వృద్ధుల ఆశ్రమానికి చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని ప్రభుత్వ భూమిలో 5 ఎకరాల భూమిని అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్ బాబు కేటాయించారు. ఆ భూమికి పట్టా అందించారు.చార్వాక వృద్ధుల ఆశ్రమానికి కేటాయించిన భూమిలో ఆశ్రమ నిర్మాణానికి సిద్ధం చేశారు. రైతులకు తాజాగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు కాగా, మండలంలోని లింగంపేట గ్రామంలోని చార్వాక వృద్ధుల ఆశ్రమంలోనే నిర్మించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సిద్ధం చేశారు. వృద్ధుల కేటాయించిన ఆశ్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించవద్దని మరో స్థానంలో నిర్మించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి చార్వాక వృద్ధుల చారిటబుల్ ట్రస్ట్ విజ్ఞప్తి చేశారు. ఆశ్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించవద్దని చార్వాక వృద్ధుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కు దిగారు. చందుర్తి తహసిల్దార్ దీక్ష శిబిరానికి వచ్చి ప్రభుత్వం మీకు కేటాయించిన భూమి మీకే ఉంటుందని హామీ ఇవ్వడంతో విరమించారు.చార్వాక వృద్ధుల ఆశ్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అడ్డు కాకుండా దప్పుల అశోక్ ని సోమవారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు.ఈ సందర్భంగా దప్పుల అశోక్ మాట్లాడుతూ...వృద్ధుల సామాజిక న్యాయం కోసం చార్వాక వృద్ధుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపించి ఆశ్రమానికి భూమి సాధించామని, ఆశ్రమం నిర్మిస్తామని, కక్ష దృష్టితో అదే ఆశ్రమంలో విద్యుత్ సబ్ నిర్మించడం అన్యాయమని, వృద్ధులకు న్యాయబద్ధంగా అదే భూమిలో ఆశ్రమాన్ని నిర్మించేందుకు ఉద్యమిస్తామని వెల్లడించారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

## ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి

## బొల్లు యాదగిరి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

వాస్తవం : మోత్కూర్

కార్మిక, రైతు, పేదల కడుపుకొట్టే జీ రామ్ జీ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మోత్కూర్ అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల హక్కులపై తీవ్రంగా దాడిచేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ లాభల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్లు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తూ గ్రామీణ పేదల జీవనోపాదిని దెబ్బతీస్తున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు ప్రభుత్వం కొనుగోలు గ్యారెంటి కల్పించాలని, వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టడం అంటే వ్యవసాయ రంగాన్ని నీరు కార్చడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికీ రుణాలు, ఎరువులు విత్తనాలు వంటి సమస్యలపై రైతులు ఆందోళనలో ఉన్నారని, భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మెంట యల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు .వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, చేనేత నాయకులు కూరపాటి రాములు, కందుకూరి నర్సింహా, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# వట్టే జానయ్య యాదవ్ కుటుంబంపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## అరెస్టు చేసి ఉంటే వెంటనే న్యాయస్థానం ముందు హాజరుపరచాలి

## జక్కుల. రామ్ యాదవ్ డిమాండ్

వాస్తవం : మోత్కూర్

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే. జానయ్యపై నమోదు చేసిన కేసులన్నింటినీ ఎత్తివేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల. రాములు యాదవ్ ఆదేశానుసారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జక్కుల. రామ్ యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు లోని విలేకరులతో మాట్లాడారు. యాదవ సామాజిక వర్గం నుంచి రాజకీయంగా ఎదుగుతున్న జానయ్యను అడ్డుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కొందరు నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.సూర్యాపేట కేంద్రంగా ఎదుగుతున్న ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని



పోలీసులు వరుసగా కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని విమర్శించారు. జానయ్య భార్యకు బెయిల్ మంజూరై బంధువుల ఇంటికి వెళ్లిన తర్వాత అక్కడికి వెళ్లి మరోసారి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులకు చట్టంపై గౌరవం ఉందా అని నిలదీశారు.బెంగళూరులో వైద్య విద్య అభ్యసిస్తున్న జానయ్య చిన్న కుమారుడిని అక్కడికి వెళ్లి అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచకుండా అతడిని ఎక్కడికి తీసుకెళ్లారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.జానయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా ఎక్కడ ఉన్నారో తెలియడం లేదని తెలిపారు. వెంటనే జానయ్య కుటుంబ సభ్యులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని డిమాండ్ చేశారు.బియ్యం మిల్లర్ల వ్యవహారంలో వేల కోట్ల నష్టం జరిగిందన్న ఆరోపణలపై అందరినీ విచారించాల్సి ఉండగా, పెద్దలను వదిలి చిన్న మిల్లర్లను మాత్రమే వేధించడం సరికాదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకుడు జానారెడ్డి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం, పోలీసుల తీరుకు నిరసనగా శాంతియుతంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడతామని మేకల. రాము యాదవ్ ప్రకటించారు.ఈ సమావేశంలో రాంబాబు యాదవ్ , శ్రీనివాస్ , గుమ్మడెల్లి పరుశురాములు , మల్లేష్ యాదవ్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు

**జైల్ భరో కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ రాస్తారోకో**
**కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి**
**కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**
**కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలి**



వాస్తవం : సిరిసిల్ల
కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , రైతు , వ్యవసాయ ఉపాధి కూలీల , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మిక చట్టాలు,హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాలేజీ గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని మండిపడ్డారు.రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులకు అన్యాయం చేస్తుందని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేకుంటే కార్మిక వర్గ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.కార్మిక , రైతు , వ్యవసాయ ఉపాధి కూలీల చట్టాలు హక్కులను రక్షించుకోవడం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కోడం రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, జిల్లా నాయకులు అన్నల్ దాస్, గణేష్ , సూరం పద్మ , ఎలిగేటి రాజశేఖర్, గీస బిక్షపతి, దాసరి రూప, ఆడెపు రజిత, బూర శ్రీనివాస్, మల్యాల నర్స య్య, శ్రీరామ్ సదానందం, సిరిమల్ల సత్యం, గోవిందు లక్ష్మ ణ్, కోల శ్రీనివాస్, బెజుగం సురేష్, స్వర్గం శేఖర్, సావణ పెల్లి రాములు, గిరిబాబు, మల్లయ్య, ప్రభాకర్, నరేందర్, రాజెల్లయ్య , శ్రీధర్, కమలాకర్, రమేష్, శంకర్, బాలయ్య, లచ్చయ్య, సురేష్, రవీందర్, శ్రీనివాస్, పోచమల్లు, తదితరు లు, కార్మికులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కొమిరె వెంకటసాయి


తెలంగాణ గౌడ యువజన సంఘం
Telangana gouda yuvajana sangam
(R. No. 1542/2016)
New adress :- H. No. 36-1-118,Dharmaram, Gesugonda, Warangal

State president
Gattu Naresh Goud

Cell: 8790239666
Email: tgyshelpdesk@gmail.com

Date: 09-08-2026

**APPOINTMENT ORDER**

Telangana gouda yuvajana Sangam has appointed Komire venkatasai goud as District Vice-president -Rajanna sircilla to (TGYS) with immediate effect.

A Sandeep
ABBASANI SANDEEP GOUD
District president -Rajanna sircilla
Telangana Gouda yuvajana Sangam

Adress
Komire venkatasai goud
s/o Narayana goud
Kodumunja
Vemulawada



వాస్తవం : సిరిసిల్ల
తెలంగాణ గౌడ యువజన సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు గా వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన కొమిరె వెంకటసాయి గౌడ్ ను నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సందీప్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా కొమిరె వెంకటసాయి మాట్లాడుతూ...ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు అలాగే జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు అలాగే గౌడ సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.

# పోచమ్మ ఎల్లమ్మ అమ్మవార్లకు బోనాలు,ఘట్టాలు మొక్కులు సమర్పించిన భక్తులు



వాస్తవం : శేర్లింగంపల్లి
మియాపూర్‌లో తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లకు బోనాలు సమర్పించినారు.రాచ మల్ల ఓం ప్రకాష్ గౌడ్ సహకారంతో శ్రీ విజయ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు ఘటాలను ఘనంగా ఊరేగించినారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ రాస్తారోకో



వాస్తవం : చెన్నూర్ ఆర్సి
క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తి తో జైలు బరో జయప్రదం నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలి స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలి చెన్నూరు మండల కేంద్రంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ బరో కార్యక్రమం నిర్వహణలో భాగంగా రావి చెట్టు నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం బస్టాండ్ దగ్గర రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోడంకి చందు రైతు సంఘం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా, కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు నశించాలని, స్వాతంత్ర ఉద్యమం కన్నా ముందు సాధించుకున్నా కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారు, రైతుల విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టాశీ రద్దు చేయాలని , మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలి, పంటలకు మద్దతు ధర కల్పించాలి, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలి, వ్యవసాయాన్ని రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే పని మానుకోవాలి. మధ్యాహ్నం భోజనం,ఆశ కార్మికులకు కనీస వేతనం జీవో అమలు చేయాలి . కార్మికులకు పెండింగ్ బిల్లులు వేతనాలు చెల్లించాలి. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి, రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని , ఆదివాసులకు అటవీ హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్మ పున్నం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, కావేరి రవి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, శ్యామల ఉమారాణి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి, కృష్ణమాచారి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, సరోజ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, కరింభీ మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు, ఎర్రోళ్ల సంజీవ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, ప్రజాసంఘాల నాయకులు చంద్రన్న, సమ్మక్క,మల్లికార్జున్,మదనక్క, గట్టక్క, దుర్గక్క, విజయలక్ష్మి, సెగ్గం భూషయ్య, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామి,సరిత కుటుంబాలకు మహాదేవుని శ్రీనివాస్ పరామర్శ



వాస్తవం : మద్దూరు
చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన మండల నాయకులు బోయిని రాజు తండ్రి బోయిని రామస్వామి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ సోమవారం ఆకునూరులోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామస్వామి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సుంకరి సరిత శుక్రవారం మృతి చెందిన విషయం తెలుసుకుని ఆమె నివాసానికి వెళ్లారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్‌ను పరామర్శించి, సరిత మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో చేర్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్, నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ గూడెం మహేష్, చింతల రమేష్, కొరివి మధు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలే శిశువుకు శ్రీరామరక్ష



వాస్తవం : మద్దూరు
తల్లి పాలతోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చేర్యాల పట్టణంలోని వెంకటసాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు చెరుకు దీపాంజలి, శ్రీనివాస్ అన్నారు.తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెంకటసాయి హాస్పిటల్ సహకారంతో గర్భిణీలు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సుమారు 85 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు దీపాంజలి, డాక్టర్ శ్రావ్య, లయన్ డాక్టర్ చెరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ...తల్లి పాల ప్రాధాన్యత, పోషకాహారం, శిశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు పండ్లు, ప్రోటీన్ ఫుడ్, పులిహోర, జూట్ బ్యాగులను సుమారు రూ.80 వేల విలువతో పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ వి. సత్యనారాయణ, బెజగం కొండయ్య, పి. వెంకట్‌రెడ్డి, ఎం. కొండయ్య, వై. లక్ష్మణ్, పి. రమేష్, రాజలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అభినందిస్తూ పట్టణ ప్రజలు,వ్యాపారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సామాజిక సేవకులు వైద్య దంపతులు దీపాంజలి--శ్రీనివాస్‌ను అభినందించారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ మండల కమిటీలు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలి

### జిల్లా ఇంచార్జ్ వి ఎస్ రాజు మాదిగ




వాస్తవం : అందోల్

ఎమ్మార్పీఎస్ అందోల్ మండల కమిటీలు త్వరలోపూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ వి ఎస్ రాజు అన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అందోల్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం మైసగళ్ళ బుచ్చంద్ర సమన్వయంలో పురా సంతోష్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు.ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మైసగళ్ళ బుచ్చేంద్ర లిమాదిగలిసమన్వయంలో పుర సంతోష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా వి యస్ రాజు మాదిగ జిల్లా ఇన్చార్జ్ మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం ప్రతి గ్రామం గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు త్వరగా పూర్తి చేసుకోవాలని నిబద్ధతో పని చేయాలని వరంగల్లో సెప్టెంబర్ 9న జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సుకు పూర్తిస్థాయి మండల కమిటీలను పెద్ద ఎత్తున తరలించాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తు కార్య చరణకు మాదిగ విద్యార్థులు యువత మహిళలు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఇందులో మండల ఇంచార్జ్ కమిటీలు నియమించారు. అందోల్ నియోజకవర్గం ఇన్చార్జిగా పూరా సంతోష్, అందోల్ మండల్ ఇన్చార్జిగా తుడుం రాములు, చౌటుకూరు మండలం ఇన్చార్జిగా ఎర్రోళ్ల రమేష్, వట్పల్లి ఇన్చార్జిగా బుర్రగల్ల ప్రభాకర్, పుల్కల్ మండలం ఇంచార్జిగా సాయి కృష్ణ, మేతరి బాల్రాజ్, గుండుపల్లి డిశ్చార్జిగా జంగం నవీన్, కోఆర్డినేటర్ విజయకుమార్, రాయికోడ్ మండల ఇన్చార్జిగా శ్రీకాంత్ను నియమించారు.ఈ కార్యక్రమంలో గంధగల్ల వీరయ్య మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు,నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ జిల్లా నాయకులు, పాపయ్య మాదిగ యశ్వంత్ మాదిగ ప్రసాద్ మాదిగ నవీన్ మాదిగ యేసయ్య మాదిగ ఉశయ్య మాదిగ బాలయ్య మాదిగ చిన్నల్లి రాములు మాదిగ తోట శివరాజ్ మాదిగ అందోల్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని రోగాలకు దూరంగా ఉండాలి



దోమల మందు పిచికారి చేయించినకౌన్సిలర్ శ్రీను

వాస్తవం : అందోల్

తమ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శీను అన్నారు. అయిన తన వార్డులో దోమల మందు పిచికారి చేయించి మాట్లాడారు. వర్షకాలం కావడం చేత దోమలు ఈగలు సైరా విహారం చేస్తాయని వాటిని దృష్టిలో ఉంచుకొని మురుగునీరు నిలవకుండా వర్షపు నీరు నిలవకుండా చూసుకొని ప్రజలు తమ వార్డులలో గల్లీలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇ ఒకవేళైనా కాలనీలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్, కంట్రోల్ స్విచ్‌లను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, కంట్రోల్ స్విచ్‌ను సోమవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్.కె. సాబేరా బేగం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.3 లక్షల వ్యయంతో 27 కేవీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను, రూ.లక్ష వ్యయంతో కంట్రోల్ స్విచ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్‌పీడీసీఎల్ సంస్థ రైతులు, గృహ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తోందన్నారు.గతంలో సెస్ పరిధిలో జరిగిన విధంగా కాకుండా, రైతులకు ఎంత దూరంలో విద్యుత్ అవసరం ఉన్నా అవసరమైనన్ని విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి కనెక్షన్లు అందిస్తున్నారని తెలిపారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలో ఏఈ, డీఈలు నిరుపేదలకు తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ సరఫరా కల్పిస్తూ పేద ప్రజలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట సబ్‌స్టేషన్ పరిధిలో ఎఫ్‌టీఆర్ ఏర్పాటు కోసం డీఈని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎఫ్‌టీఆర్ ఏర్పాటు చేస్తే లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రజలు కోరిన వెంటనే విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, విద్యుత్ లైన్‌మెన్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు సిరిపురం మహేందర్, దొమ్మాటి రాజు, జెల్ల గణేష్, ఎస్.కె. సమ్మద్, దివ్యభారతి, నాయకులు నిమ్మ మల్లారెడ్డి, దొమ్మాటి దేవయ్య, సతీష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలి

### మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు



వాస్తవం : అందోల్

తెలంగాణ ప్రభుత్వం కొత్త పెన్షన్లకు అవకాశం ఇచ్చిందని వాటికి దరఖాస్తు చేసుకొని ప్రజలు లబ్ధి పొందాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 15వ వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా నిరుపేదలకు పెన్షన్ సదుపాయం కల్పించేందుకు వివిధ పెన్షన్ మంజూరు చేయడానికి సన్నతమైందన్నారు. దీనికోసం లబ్ధిదారులు పలు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇందులో వితంతువు పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే వారు 18 సంవత్సరా లు నిండి భర్త చనిపోయి ఉండాలని, డెత్ సర్టిఫికెట్ అమర్చా లన్నాడు, అలాగే ఒంటరి మహిళల పెన్షన్‌కు సపోర్టింగ్ సర్టిఫికెట్ ఎమ్మార్వో ద్వారా తీసుకోవాలన్నారు, లేదా డివోర్స్ సర్టిఫికెట్ జత చేయాలన్నారు. వికలాంగుల పెన్షన్ కొరకు డాక్టర్ ధృవీకరించిన సదరన్ క్యాప్ సర్టిఫికెట్ 40 శాతం దాటి ఉండాలి అన్నారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాలుగా వృత్తి చేసి ఉండాలన్నారు. అలాగే గీత కార్మికుల కోసం 50 సంవత్సరాలు వృత్తి చేసి ఉండనన్నారు. అలాగే ఫైలేరియా, డయాల సిస్ రోగులు కూడా వాటికి సంబంధించిన సర్టిఫికెట్లను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని లబ్ధి పొందాలని సూచించారు.

# పేదల జోలికొస్తే ఖబర్దార్

### రాజేంద్రనగర్ భూ బాధితులకు అండగా ఉంటా : తీన్మార్ మల్లన్న



వాస్తవం : రాజేంద్రనగర్

కొన్ని దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేద కుటుంబాల జోలికొస్తే ఖబడ్దార్ అని టిఆర్పి చీఫ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం రాజేంద్రనగర్ లోని భూ బాధితులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మీ భూమిలో నుంచి రియల్ ఎస్టేట్ మాఫియా కు ఈంచ్ భూమి కూడా పోనివ్వనని మీకు అండగా ఉంటానని బాధితులకు భరోసా కల్పించారు. ఈ విషయంలో మీకు అర్ధరాత్రి సమయంలోనైనా సరే ఎలాంటి ఇబ్బంది ఉన్నా ఫోన్ చేస్తే ఇక్కడికి చేరుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ భూ సమస్యపై ముఖ్యమంత్రి కార్యాలయానికి, హోం శాఖ సెక్రటరీకి, సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఈ సందర్భంగా మల్లన్న గుర్తు చేశారు. అయినా కూడా పోలీసులు విల్లా యజమానుల దగ్గర డబ్బులు తీసుకొని పేదలను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ పోరాటంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైన్యం కూడా ప్రజలకు తోడుగా ఉంటుందని స్పష్టం చేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# పొద్దుటూరు గ్రామంలో ఘనంగా కట్టమైసమ్మ బోనాలు

వాస్తవం : చేవెళ్ల

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. దళితులు, బీసీలు, అగ్రవర్ణాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు, పేద--ధనిక భేదం లేకుండా ఒకే చోట చేరి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. కులం, మతం, ఆర్థిక స్థితి వంటి భేదాలకు తావులేకుండా అందరూ కలిసి పండుగ జరుపుకోవడం పొద్దుటూరు ప్రత్యేకతగా నిలిచింది. అమ్మవారి సన్నిధిలో అందరూ సమానమే అనే భావనను మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్న పొద్దుటూరు ప్రజలు సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందిస్తున్నారు.

పండుగలు కేవలం సంప్రదాయాలను కొనసాగించడానికి మాత్రమే కాకుండా, ప్రజల మధ్య ప్రేమ, సోదరభావం, ఐక్యతను పెంపొందించడానికి కూడా వేదికలుగా మారాలని పొద్దుటూరు ఆచరణలో చూపిస్తోంది. ఒకే గడప వద్ద మొక్కుతూ, ఒకే అమ్మవారికి బోనం సమర్పిస్తూ అన్ని వర్గాల ప్రజలు కలిసి వేడుకల్లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంటోంది. సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించేలా పొద్దుటూరు కొనసాగుతున్న ఈ సంప్రదాయం మరింత విస్తరించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు పేరెంట్స్ కళాశాల పాఠశాల కమిటీ అధ్యక్షులు నక్క మాణిక్యం వార్డు నెంబర్ కోటే ప్రసంత్ మాజీ వార్డ్ నెంబర్ రామ్ రెడ్డి,బర్దుల మల్లేషం గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జైల్ భరో



వాస్తవం : రాజేంద్రనగర్

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాజభవన్ ముట్టడి జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఏఐటియుసి, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ ఇన్చార్జ్ వి. ఎస్. బోస్ నేతృత్వంలో రాజ్ భవన్ కు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసి రైతులకు, ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. నరసింహ, తెలంగాణ మున్సిపల్ స్టాప్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మావోయిస్టు గణపతి లొంగిపోవాలి

**మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తాం : డీజీపీ సీవీ ఆనంద్**

**వరంగల్:** మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, ఆయన భార్యతో పాటు అండర్గ్రౌండ్లో ఉన్న సీనియర్ నాయకత్వం హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. కర్రెగుట్టల దండకారణ్యంలో సోమవారం డీజీపీ పర్యటించారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం కర్రెగుట్టల పర్యటనకు వచ్చిన డీజీపీ సీవీ ఆనంద్ పామునూరు బెటాలియన్ను దాటి చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28 కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించారు. కర్రెగుటలలో శాశ్వత అభివృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కర్రెగుట్టల్లో ఆయన పర్యటించారు. ఆదివారం రాత్రి జిల్లాకు చేరుకున్న డీజీపీ జిల్లాలోనే బస చేసి సోమవారం ఉదయం పామునూరు 39 సిఆర్పిఎఫ్ బేస్ క్యాంపునకు చేరుకున్నారు. అక్కడి నుంచి కర్రెగుట్టల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన రహదారి పనులను పరిశీలించారు. అక్కడ పనుల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పామునూరులో నివాసం ఉంటున్న గుత్తికోయలకు బియ్యం, దుప్పట్లు అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మావోయిస్టుల అణచివేతలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యూహాత్మకంగా అడుగులు వేశామని తెలిపారు. మావోయిస్టుల కంచుకోటలుగా ఉన్న ప్రాంతాలను ఖాళీ చేయించామని, కొందరు ఎన్కౌంటర్లలో మృతి చెందగా.. ప్రభుత్వం తీసుకొచ్చిన పునరావాస విధానాలతో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కూడా అందించామని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతం అరణ్య ప్రాంతమైనప్పటికీ అటవీ శాఖతో కలిసి చూడదగ్గ ప్రదేశాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి



చేస్తామని డీజీపీ వెల్లడించారు. మావోయిస్టుల పునరావాసంలో తెలంగాణ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తోందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సరెండర్ అయిన వారికి ఆర్థిక సాయం, సామా జికంగా స్థిరపడేందుకు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి హామీ మేరకు ఉచిత వైద్య చికిత్స కోసం ఆరోగ్య రక్షణ కార్డులు జారీ చేసి పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సరెండర్ అయిన వారు గౌరవప్రదంగా జీవించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని డిజిపి తెలిపారు. వృత్తి లేదా వ్యాపారం చేయాలనుకునే వారికి శిక్షణతో పాటు రుణాలు అం దించి స్వయం ఉపాధికి సహకరి స్తామన్నారు. ఆరోగ్య, కేసులు లేదా ఇతర సమస్యలు ఉంటే పోలీసు అధికారులను సంప్రదించాలని సూ చించారు. సరెండర్ అయిన వారిని పూర్తిగా జనజీవన ప్రవంతిలో కలప డం పునరావాస విధానం లక్ష్యమ న్నారు. పునరావాస విధానం కింద ఇప్పటికే 23 మంది సరెండర్ అయిన మావోయిస్టులకు దాదాపు రూ.2 కోట్ల వరకు ఆర్థిక సాయం అందించి నట్లు డిజిపి తెలిపారు. సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ, పార్టీ మెంబర్ లేదా ఇతర క్యాడర్ అనే తేడా లేకుం డా సరెండర్ తర్వాత సాధారణ జీవితంలో స్థిరపడేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. 40 ఏళ్ల మావోయిస్టు జీవితం గడిపి, జనజీవన ప్రవంతిలో కలిసిన సీనియర్ నాయకురాలు కాకర్ల సమత అలియాస్ మాధవికి ఆర్థిక సాయం అందించారు.

# 50 ఏళ్ల తర్వాత కర్రెగుట్టలో శాంతి

**డీజీపీ సీవీ ఆనంద్**

**ములుగు, ఆగస్టు 10:** ఒకప్పుడు మావోయిస్టుల ప్రధాన స్థావరంగా పేరు గాంచిన తెలంగాణ-ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులోని కర్రెగుట్ట ఇప్పుడు శాంతి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం కర్రెగుట్టలో పర్యటించిన ఆయన అక్కడ జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, శాంతికి ప్రతీకగా తెల్ల పావురాలను ఎగురవేశారు. పోలీసు, సీఆర్పీఎఫ్, అటవీ, రెవెన్యూ తదితర శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించిన డీజీపీ, దశాబ్దాలుగా మావోయిస్టు ప్రభావానికి గురైన ఈ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి బాట పట్టింద న్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసులు, గ్రేహౌండ్స్, ప్రత్యేక పోలీసు బలగాలు, సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలు, ఛత్తీస్‌గఢ్ పోలీసుల సమన్వయం వల్ల ఆపరేషన్ కగార్ చర్యల ఫలితంగానే మావోయి జమం తమైందన్నారు. ఆపరేషన్ కగార్‌లో సుమారు 700 మంది మావోయిస్టులు లొంగిపోయారని, పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్లలో మృతిచెందగా మరికొందరు సాధారణ జీవితంలోకి వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరా వాసానికి ప్రభుత్వం ఆర్థిక సాయం, భూముల కేటాయింపు, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, వారు సమాజంలో కలిసిపోయేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. కర్రెగుట్టకు పర్యాటకంగా అపార అవకాశాలున్నాయని, పర్యావరణ, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డీజీపీ తెలిపారు. పామూరు నుంచి చలమడ వరకు తారు రోడ్డు పనులు పూర్తయ్యాయని, త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్ సదుపాయాలను కల్పిస్తామన్నారు.

# ముగిసిన సర్ ప్రక్రియ



వాస్తవం : జూబ్లీహిల్స్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 25 2026న మొదలైన సర్ కార్యక్రమం మొదటి విడత ,తర్వాత పెంచిన గడువు అయిన రెండో విడత లో ప్రజలు దరఖాస్తు ఫారాలను స్వీకరించినప్పటికీ వివిధ రాజకీయ పార్టీ నాయకుల అభ్యర్థుల మేరకు ఆగస్టు 3 నుండి ఆగస్టు 10 2026 వరకు గడువు పెంచిన అర్హులైన ఓటర్ల నుండి స్పందన కరువైంది. చివరి రోజైన సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ అమరావతి స్కూల్ లో తీసుకున్న దరఖాస్తులు ఇవ్వడానికి ప్రజలు బారులు తీరి కనబడదం జూబ్లీహిల్స్ నియోజకవర్గం వాస్తవం రిపోర్టర్ కి కనబడింది. ఏది ఏమైనా మూడు విడతల గడువు పెంచిన తీసుకున్న దరఖాస్తులను అర్హులైన ఓటర్ల నుండి స్పందన పెద్దగా కనపడలేదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. ఇంకా కొంత మంది గడువు పెంచుతారా అని చర్చించుకోవడం కనబడింది.

# తప్పుడు ప్రచారంచేస్తే సహించం

**ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజార్చేందుకు**

**బీఆర్ఎస్, బీజేపీ కుట్ర**

**రేవంత్ రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములన్నది పచ్చి అబద్ధం**

**మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములు కేటాయించారంటూ వస్తున్న వార్తలు పచ్చి అబద్ధం అని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. సోమవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములు కేటాయించారంటూ చేస్తున్న ఆరోపణలు అబద్ధం అన్నారు. టెసెరాక్ట్ కంపెనీకి, సీఎం సోదరుడికి ఎలాంటి సం బంధంలేదని పేర్కొన్నారు. కన్సల్టేటివ్ కమిటీ ఆన్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కమిటీ ఆమోదంతో పూర్తి పారదర్శకంగా టెసెరాక్ట్‌కు భూమి కేటాయించినట్టు చెప్పారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా... సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఫేక్ డాక్యుమెంట్లతో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రావిర్యాలలో టెస్సెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపు ప్రక్రియ ఏదో రహస్యంగా జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కన్సల్టేటివ్ కమిటీ ఆన్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మన్యుఫ్యాక్చరింగ్ కమిటీ ఆమోదంతో... పూర్తి పారదర్శకతతో... నిబం ధనల ప్రకారమే ఆ కమిటీ టెస్సెరాక్ట్‌కు భూములను కేటాయించిందన్నారు. వండి వార్చిన వార్తలతో ప్రజల దృష్టిని మరల్చేందుకు బీఆర్ఎస్, బీజేపి ఆడు తున్న మైండ్ గేమ్ ఇది అని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. గత బీఆర్ ఎస్ భూ దోపిడీల బాగోతాలు బయటకు రాకుండా అడ్డుకునేందుకు ఆ పార్టీ నే తలు ఆడుతున్న పొలిటికల్ డ్రామా ఇది అన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కో సమే ప్రభుత్వం, సీఎం కుటుంబంపై తప్పుడు సమాచారంతో వక్రీకరించిన కథ నాలతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పారిశ్రామికా భి వృద్ధిని, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. భూ కేటాయింపుల్లో రా ష్ట్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం పారదర్శకత పాటిస్తోందని స్పష్టం చేశా రు.ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు.



# ప్రజల గుండెల్లో 'పెద్ది' శాశ్వతం

**ఎంతకాలం బతికామన్నది కాదు..**
**ఎట్లా బతికామన్నదే ముఖ్యం**
**అంతిమ యాత్రకు లక్షలాది జనం**
**తరలిరావడమే అందుకు నిదర్శనం**
**అధికారంలోకి రాగానే నర్సంపేట మెడికల్ కాలేజీకి 'పెద్ది' పేరు పెడుతాం**
**ఆ కుటుంబానికి అండగా ఉంటాం**
**సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్**



**వరంగల్, ఆగస్టు 10 :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి ధన్యజీవి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లిలో సోమవారం నిర్వహించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభలో మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. పెద్ది చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న సమయంలో భావోద్వేగానికి గురయ్యారు. చమర్చిన కండ్లతో పెద్ది చిత్రపటంపై పూలు జల్లారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాట్లాడారు. ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదని ఎలా బతికామన్నదే ముఖ్యమని తెలిపారు. పెద్ది అంతిమయాత్రకు లక్షలాదిగా తరలివచ్చిన జనమే ఆయన ప్రజాజీవితానికి నిదర్శనమని పేర్కొన్నారు. పెద్ది గెలిచింది ఒక్కసారే అయినా జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాడని కొనియాడారు. తెలంగాణ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పోరాటాలకు నాయకత్వం వహించిన మహోన్నత ప్రజా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని కేటీఆర్ గుర్తుచేశారు. పెద్ది అంతిమ యాత్ర తర్వాత హైదరాబాద్‌లో తనను కలిసిన వారు 'ఆయన మాజీ ముఖ్యమంత్రి కాదు.. పదిసార్లు ఎమ్మెల్యే కాదు. ఎందుకు అన్నా అంత మంది ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారు? 12 గంటల పాటు జన యాత్ర జరిగింది?' అని అడిగారని పేర్కొన్నారు. అప్పుడు వారికి పెద్ది సుదర్శన్‌రెడ్డి వరంగల్ జిల్లాలో ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకుడని, అందుకే ఓరుగల్లు మొత్తం కదిలివచ్చి పెద్దన్నను చివరిసారిగా చూసుకున్నదని' అని తాను బదులిచ్చిన విషయాన్ని కేటీఆర్ వివరించారు. 'ఉద్యమ పవర్ అంటే అది అని, ఉద్యమ బిడ్డకు.. ఉద్యమ గడ్డ ఇచ్చిన గౌరవం అది' అని తాను పేర్కొన్నట్టు చెప్పారు. పెద్ది కోరుకున్నట్టుగా రెండేండ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, అప్పుడు నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెట్టడం ఖాయమని కేటీఆర్ వెల్లడించారు. నర్సంపేట చరిత్రలో పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా, భావితరం గుర్తుంచుకునేలా శాశ్వత కీర్తి ఉండేలా ఘనమైన నివాళులు అర్పిస్తామని పేర్కొన్నారు. నర్సంపేట మెడికల్ కళాశాలలో పుట్టిన ప్రతిబిడ్డ, పాకాలలో దుంకిన గోదావరి జలాలు .. గలగల పారే ప్రతి నీటి బొట్టూ పెద్ది సుదర్శన్‌రెడ్డిని గుర్తుంచు కుంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. పెద్ది కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ తెలి పారు. పెద్ది భార్య స్వప్న, వారి పిల్లలు, కుటుంబసభ్యులకు కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే పెద్ది ఆశయాలకు అనుగుణంగా నర్సంపేటను మరింత అభివృద్ధి చేస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శాసన మండలిలో విపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, డాక్టర్ టీ రాజయ్య, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయభాస్కర్, వొడితెల సతీశ్‌కుమార్, గండ్ర వెంకటరమణారెడ్డి, అరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, నన్నపునేని నరేందర్, జీవన్‌రెడ్డి, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, వై సతీశ్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, బొల్లం సంపత్‌కుమార్, లింగంపల్లి కిషన్ రావు పాల్గొన్నారు.

# తెలంగాణలో ముగిసిన సర్

**రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు**
**73,95,954 మంది ఓటర్ల తొలగింపు**
**17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల**
**నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ**
**అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల**



**హైదరాబాద్:** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది.అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు.కాగా, తెలంగాణలో సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయి దా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

# ఏ.బి.సి యూత్ ఆధ్వర్యంలో వైభవంగా బోనాల వేడుకలు



**పటాన్చెరు, ఆగస్టు 10 (జనోదయ) :**
పటాన్చెరు పరిధిలోని అంబేద్కర్ కాలనీ ఏ.బి.సి యూత్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ బి ఆర్ ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ హాజరయ్యి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బి సి యూత్ సభ్యులు మాణిక్యం,నర్సింగ్,రాకేష్ ,సాయి మనోహర్,యశ్వంత్,మనోజ్,కృష్ణ,అంజి,దినేష్,డేవిడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు గణపతి లొంగిపోవాలి

**మావోయిస్టులకు**
**పునరావాసం కల్పిస్తాం :**
**డీజీపీ సీవీ ఆనంద్**



**వరంగల్:** మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, ఆయన భార్యతో పాటు అండర్‌గ్రౌండ్‌లో ఉన్న సీనియర్ నాయకత్వం హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. కర్రెగుట్టల దండకారణ్యంలో సోమవారం డీజీపీ పర్యటించారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం కర్రెగుట్టల పర్యటనకు వచ్చిన డీజీపీ సీవీ ఆనంద్ పామునూరు బెటాలియన్‌ను దాటి చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28 కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించారు. కర్రెగుటలలో శాశ్వత అభివృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కర్రేగుట్టల్లో ఆయన పర్యటించారు. ఆదివారం రాత్రి జిల్లాకు చేరుకున్న డీజీపీ జిల్లాలోనే బస చేసి సోమవారం ఉదయం పామునూరు 39 సిఆర్పిఎఫ్ బేస్ క్యాంపునకు చేరుకున్నారు. అక్కడి నుంచి కర్రేగుట్టల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన రహదారి పనులను పరిశీలించారు. అక్కడ పనుల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పామునూరులో నివాసం ఉంటున్న గుత్తి కోయలకు బియ్యం, దుప్పట్లు అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మావోయిస్టుల అణచివేతలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యూహాత్మకంగా అడుగులు వేశామని తెలిపారు. మావోయిస్టుల కంచుకోటలుగా ఉన్న ప్రాంతాలను ఖాళీ చేయించామని, కొందరు ఎన్కౌంటర్లలో మృతి చెందగా.. ప్రభుత్వం తీసుకొచ్చిన పునరావాస విధానాలతో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కూడా అందించామని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతం అరణ్య ప్రాంతమైనప్పటికీ అటవీ శాఖతో కలిసి చూడదగ్గ ప్రదేశాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని డీజీపీ వెల్లడించారు. మావోయిస్టుల పునరావాసంలో తెలంగాణ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తోందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సరెండర్ అయిన వారికి ఆర్థిక సాయం, సామా జికంగా స్థిరపడేందుకు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి హామీ మేరకు ఉచిత వైద్య చికిత్స కోసం ఆరోగ్య రక్షణ కార్డులు జారీ చేసి పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సరెండర్ అయిన వారు గౌరవప్రదంగా జీవించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని డిజిపి తెలిపారు. వృత్తి లేదా వ్యాపారం చేయాలనుకునే వారికి శిక్షణతో పాటు రుణాలు అం దించి స్వయం ఉపాధికి సహకరి స్తామన్నారు. ఆరోగ్య, కేసులు లేదా ఇతర సమస్యలు ఉంటే పోలీసు అధికారులను సంప్రదించాలని సూ చించారు. సరెండర్ అయిన వారిని పూర్తిగా జనజీవన స్రవంతిలో కలప డం పునరావాస విధానం లక్ష్యమ న్నారు. పునరావాస విధానం కింద ఇప్పటికే 23 మంది సరెండర్ అయిన మావోయిస్టులకు దాదాపు రూ. 2 కోట్ల వరకు ఆర్థిక సాయం అందించి నట్లు డిజిపి తెలిపారు. సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ, పార్టీ మెంబర్ లేదా ఇతర క్యాడర్ అనే తేడా లేకుం డా సరెండర్ తర్వాత సాధారణ జీవితంలో స్థిరపడేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. 40 ఏళ్ల మావోయిస్టు జీవితం గడిపి, జనజీవన స్రవంతిలో కలిసిన సీనియర్ నాయకురాలు కాకర్ల సమత అలియాస్ మాధవికి ఆర్థిక సాయం అందించారు.

# 50 ఏళ్ల తర్వాత కర్రెగుట్టలో శాంతి

**డీజీపీ సీవీ ఆనంద్**

**ములుగు, ఆగస్టు 10:** ఒకప్పుడు మావోయిస్టుల ప్రధాన స్థావరంగా పేరు గాంచిన తెలంగాణ-ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులోని కర్రెగుట్ట ఇప్పుడు శాంతి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం కర్రెగుట్టలో పర్యటించిన ఆయన అక్కడ జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, శాంతికి ప్రతీకగా తెల్ల పావురాలను ఎగురవేశారు. పోలీసు, సీఆర్పీఎఫ్, అటవీ, రెవెన్యూ తదితర శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించిన డీజీపీ, దశాబ్దాలుగా మావోయిస్టు ప్రభావానికి గురైన ఈ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి బాట పట్టింద న్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసులు, గ్రేహౌండ్స్, ప్రత్యేక పోలీసు బలగాలు, సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలు, ఛత్తీస్‌గఢ్ పోలీసుల సమన్వయం వల్ల ఆపరేషన్ కగార్ చర్యల ఫలితంగానే మావోయి జమం తమైందన్నారు. ఆపరేషన్ కగార్‌లో సుమారు 700 మంది మావోయిస్టులు లొంగిపోయారని, పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్లలో మృతిచెందగా మరికొందరు సాధారణ జీవితంలోకి వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరా వాసానికి ప్రభుత్వం ఆర్థిక సాయం, భూముల కేటాయింపు, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, వారు సమాజంలో కలిసిపోయేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. కర్రెగుట్టకు పర్యాటకంగా అపార అవకాశాలున్నాయని, పర్యావరణ, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డీజీపీ తెలిపారు. పామూరు నుంచి చలమడ వరకు తారు రోడ్డు పనులు పూర్తయ్యాయని, త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్ సదుపాయాలను కల్పిస్తామన్నారు.

## తప్పుడు ప్రచారంచేస్తే
# సహించం

**ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజార్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర**
**రేవంత్ రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములన్నది పచ్చి అబద్ధం**
**మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములు కేటాయించారంటూ వస్తున్న వార్తలు పచ్చి అబద్ధం అని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. సోమవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడి కంపెనీకి తక్కువ ధరకే భూములు కేటాయించారంటూ చేస్తున్న ఆరోపణలు అబద్ధం అన్నారు. టెసెరాక్ట్ కంపెనీకి, సీఎం సోదరుడికి ఎలాంటి సంబంధంలేదని పేర్కొన్నారు. కన్సల్టేటివ్ కమిటీ ఆన్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కమిటీ ఆమోదంతో పూర్తి పారదర్శకంగా టెసెరాక్ట్‌కు భూమి కేటాయించినట్టు చెప్పారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా... సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఫేక్ డాక్యుమెంట్లతో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రావిర్యాలలో టెస్సెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపు ప్రక్రియ ఏదో రహస్యంగా జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కన్సల్టేటివ్ కమిటీ ఆన్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మన్యుఫ్యాక్చరింగ్ కమిటీ ఆమోదంతో... పూర్తి పారదర్శకతతో... నిబంధనల ప్రకారమే ఆ కమిటీ టెస్సెరాక్ట్ కు భూములను కేటాయించిందన్నారు. వండి వార్చిన వార్తలతో ప్రజల దృష్టిని మరల్చేందుకు బీఆర్ఎస్, బీజేపి ఆడుతున్న మైండ్ గేమ్ ఇది అని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. గత బీఆర్ఎస్ భూ దోపిడీల బాగోతాలు బయటకు రాకుండా అడ్డుకునేందుకు ఆ పార్టీ నేతలు ఆడుతున్న పొలిటికల్ డ్రామా ఇది అన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వం, సీఎం కుటుంబంపై తప్పుడు సమాచారంతో వక్రీకరించిన కథనాలతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధిని, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. భూ కేటాయింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం పారదర్శకత పాటిస్తోందని స్పష్టం చేశారు.ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 Editor : MANASANI KRISHNA REDDY